కర్నూలు | నంద్యాల
వార్త
14 ఆగస్టు 2025 గురువారం పేజీలు 4

## శ్రీశైలం 7 గేట్ల గుండా.. కొనసాగుతున్న నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు13, ప్రభాతవార్త**

శ్రీశైలం రిజర్వయర్‌కు బారిగా వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి 7 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి ఇంజనీర్లు నీటిని దిగువ సాగర్‌కు విడుదల చే యడం జరుగుతుంది.ఈక్రమంలోనే ఒక్కోక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,89,133 క్యూసేక్కు తీటిని దిగువకు సాగనంపుతున్నారు.కాగా శ్రీశైలం జలశయం నీటిమట్టం బుదువారం సాయంత్రం 6 గంటల సమయానికి 882.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 202.050 టియంసిల నీరు నిల్వగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల స్పిల్‌వే గుండా 54,352 క్యూసేక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి గుండా 36,628 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 42,669 క్యూసేకు ్యల నీరు,హంద్రీ నుండి 3,750 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,336 క్యూసేక్కుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసేక్కుల నీరు మొత్తం 65,651 క్యూసేక్కుల నీరు విడుదల అవుతుంది.వరద ఉధృతి ప్రవాహ వేగంను ఇంజనీర్లు అప్రమత్తంగా ఉంటూ నీటి విడుదల చేస్తున్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను.. పరిశీలించిన జేసీ

**నంద్యాల టెక్కె, 13 ఆగస్టు, ప్రభాతవార్త:** 79వ భారత స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల ఏర్పాట్లను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే వేడుకల్లో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ మొదలుకొని ఇతర కార్యక్రమాల ఏర్పాట్లను జేసీ పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్‌ను, స్వాతంత్ర్య సమరయోధుల సనా ్మన ం తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. డీఆర్‌డీఏ, డ్వామా, వ్యవసాయం, స్త్రీ సంక్షేమశాఖ, గ్రామీణ నీటిసరఫరా, గిరిజన సంక్షేమం, వైద్యఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్‌తో ఇతర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలని జేసీ ఆదేశించారు. అభివృద్ధి కార్య క్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, వివిపీలకు గ్యాలరీ ఏర్పాటు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు.



# కుండ పోత వర్షాలు.. ఉప్పొంగిన.. వాగులు..!

- జలదిగ్బంధంలో గ్రామాలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది
- బిక్కుబిక్కుమంటున్న పరివాహక గ్రామాలు
- కుందువెంట పోలీసుల పహారా
- పిల్లలు, వృద్దులు బయటకు వెల్లవద్దని హెచ్చరికలు
- ఎప్పటికప్పుడు సమాచారము ఇవ్వాలన్న రెవెన్యుశాఖ



బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడం వాయుగుండంగా మారడంతో రాత్రి పగలు అనే తేదాలేకుండా కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి. దీనితో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బందములో చిక్కుకున్నాయి. పైబాగాన బారీ అతిబారీ వర్షాలు కురుస్తుండంతో శ్రీశైలంకు బారీ వరద నీరు వచ్చి చేరడ్తంతో ప్రాజెక్టు పూర్తిగా నిండుకుండలా మారింది. ఎగువ నుండి వచ్చిన నీరు మొత్తం కిందకు వదలుతున్నారు. దీనితో కుందూనది కూడా ఉధృతముగా ప్రవహిస్తుంది. అలాగేనంద్యాల జిల్లాలో చాలా ప్రాంతాలు జలదిగ్బందములో చిక్కుకున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నంద్యాలోని హరిజన పేట పూర్తిగా కుందూ నది ఆనుకుని ఉండటముతో అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యు శాఖ ఆదేశాలు జారీ చేసింది.





**కోవెలకుంట్ల, ఆగస్టు 13,ప్రభాతవార్త :** నంద్యాల, బండిఅత్మకూరు, గోస్పాడు మండలంలోని రాయపాడు, పుసులూరు, మద్దూరు, తెల్లపురి, తెగచేడు, కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల, బీమునిపాడు, దోరాశి, యం. గోవిందిన్నె, కలుగొట్ల, ఉయ్యాలవాడ మండలంలోని హరివరము, నర్శిపల్లె, సుద్దమల్ల, రూపనగుడి, ఉయ్యాలవాడ, బోడెమ్మనూరు,. పెద్దయమ్మనూరు, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, కుందూ నంది వెంట ఉన్నాయి. నదీ ఉధృతంగా ప్రవహిస్తుండముతో రెవెన్యు శాఖ అ గ్రామాల ప్రజలను అలర్టు చేసింది. కోవెలకుంట్ల మండలంలోని ఉన్న నల్లవాగు,కప్పలవాగు, చిన్న వాగులు ఉధృతంగా ప్రవహించడము వారికి ఇతర గ్రామాలో కట్ అయింది. రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. అలాగే సంజామల మండలంలోని పాలేరు వాగు ఉగ్రరూపం దాల్చడముతో అక్కడికి రాక పోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. అవుకు, తాడిపత్రి, తిమ్మనాయునిపేట పేరుసోమల గ్రామాలకు అర్టిసి సర్వీసులు నిలిపి వేశారు. అలాగే లింగాల వద్ద ఉన్న పాలేరు వాగు కూడా ఉగ్రరూపములె దాల్చింది. దీనితో ఈగ్రామానికి ఇతర ప్రాంతాలకు కట్ అయ్యాయి

## సిద్ధాపురం చెరువుకు 15 అడుగులు చేరిన నీరు..!

**: మరో 7అడుగులు వర్షం నీరు వస్తే అలుగు వెళ్లే పరిస్థితి**

**: భారీ వర్షాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**ఆత్మకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సిద్ధాపురం చెరువు 15 అడుగులు నీరు చేరడంతో బుధవారం మధ్యాహ్నం కి మోటర్లు బందు చేసిన ఇరిగేషన్ అధికారులు మరోవైపు భారీ వర్షాలు అధికంగా రావడంతో మరో 7 అడుగులు భారీ వరద నీరు చేరితే సిద్ధాపురం చెరువు అలుగువెళ్లే పరిస్థితి నెలకొంది రాత్రివేళ సమయంలో ఏ క్షణమైనా సిద్ధాపురం చెరువు నుంచి అలుగు వెళితే శ్రీశైలం విజయవాడ నంద్యాల ఆత్మకూరు మీదుగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉంది భారీ వర్షాలతో వాగులు వంకలు ఉప్పొంగి పారడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు సిద్ధాపురం చెరువు లోకి 22 అడుగులు వర్షపు నీరు చేరితే రాకపోకలకు అంతరాయం కలిగే ప్రమాదం పొంచి ఉందని చెప్పవచ్చు భారీ వర్షాలతో సిద్ధాపురం చెరువుకు భారీ వరద నీరు చేరవచ్చని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు



## శ్రీశైలం టోల్‌గేట్.. ఉద్యోగులమా మజాకా..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** శ్రీశైలం టోల్‌గేట్ ఉద్యోగుల మజాకా..? ఇక ఎముంది అక్రమాలకు తేరలేపడం, అందిన కాడికి సర్దుకొవడం,చేసేది కాంట్రాక్ట్, ఆవుట్ సోర్శింగ్ ఉద్యోగమన్నా మాట మరిచార సుమా..?తమను పట్టుకునేనాధుడు ఎవడులే అన్న దీమానో ఎమో..? అయ్యావార్ల అలోచన గుట్టు అంతా బట్ట బయలైంది. బాధ్యతయుతంగా శ్రీశైలదేవస్థానం లో టోల్‌గేట్‌లో విధులు నిర్వర్తించాల్సి న ఉద్యోగులు ఎకంగా చేతివాటంకు పాల్పపడ డంతో ఉన్నఫలంగా దొరికిపోయిం నంత పనైంది.మల్లన్న దర్శనంకు రద్ది సమయాల్లో వచ్చే వాహనాలే అదునుగా చూసుకోని టోల్‌గేట్‌లో టికేట్ల జారిలో అక్రమాలకు పాల్పపడండం చిక్కిపోయారు.ఈ టోల్‌గేట్‌లో జరుగుతున్న దందాపై దేవస్థానం ఆదికారులు ఓకింత కన్నేసి ఉంచడంతో విషయం వెలుగు చూసింది.గుట్టుచప్పుడు కాకుండా సాగిన తతంగంపై సమగ్రస్థాయిలో అధికారులు ఆరా తీసారు.ఈ నేపధ్యాంలోనే దేవస్థానం క్షేత్రపాలనాధికారి అక్రమాలకు తేరలేపిన వారిని గుర్తించి రమారమి 7 నుండి 8 మంది ఉధ్యోగలపై వేటు పడింది.విధుల నుండి తొలగించిన మొము మాత్రం దేవస్థానం ఉధ్యోగులమే అన్నంతగా తాము నివాసముంటున్న ఎల్.ఐ.జి., యం.ఐ.జి నివాస గృహాలు ఖాళీ చేయకుండా దర్జాగా వ్యవహరించడం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.నివాస గృహాలు ఖాళీ చేయకుండా వ్యవహరిస్తు విధుల నుండి తొలగింపు ఉధ్యోగుల వెనుక కథ నడిపేవారేవరన్నది ప్రశ్నర్ధాకంగా మారింది.ఓ వైపు నివాస గృహాల కొరతతో విధుల్లో కొనసాగుతున్న ఉధ్యోగులు అవస్థలు పడుతుంటే తమకు ఏమి పట్టదన్నట్లుగా వ్యవహరించే వీరు తీరుపై అంతర్యం వీడాల్సి ఉంది.అదే విధంగా దేవస్థానం మైక్ అనౌన్స్‌మెంటు విధుల్లో కొనసాగే ఓ ఉధ్యోగి విదులకు గైర్‌హాజరు అయి ఏండ్లు గడుస్తున్న దేవస్థానం నివాస గృహంను ఖాళీ చేయకుండా తమ స్వాదీనంలో ఉంచుకోవడం గమనార్హం.ఏది ఏమైనప్పటికిని విధుల్లో కొనసాగే ఉధ్యోగుల ఇక్కట్లకు ప్రత్యమ్నాయ పరిస్కారంగా టోల్‌గేట్‌లో విదుల నుండి తొలగింపు అయిన ఉధ్యోగుల నివాస గృహాల్లో ఎంతమంది ఉంటున్నారో అదికారులు గుర్తించి వాటిని ఖాళీ చెయించే ప్రయత్నం చేస్తే విధుల్లో కొనసాగే వారికి కొంత మందికైన నివాస గృహాలు అవకాశం లబిస్తుందని క్షేత్ర ఉధ్యోగులు కొరుతున్నారు.

## రేషన్ పంపిణీ పై ఆరా తీసిన -సబ్ కలెక్టర్

**గోనెగండ్ల, ఆగస్టు, 13, ప్రభాతవార్త**



గోనెగండ్ల పర్యటనలో భాగంగా బుధవారం చౌకధరల దుకాణం నంబర్ 35ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ దుకాణంలో రేషన్ కార్డు సభ్యులు సంఖ్య ఇప్పటివరకు సరుకులు పంపిణీ చేసిన వారి వివరాలు,ఇలా ఎన్ని కుటుంబాలకు పంపిణీ చేయాల్సి ఉందనే అంశాలపై సంబంధిత అధికారులు నుంచి సమగ్రంగా వివరాలు సేకరించారు.ప్రత్యేకంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్దులు మరియు దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ ఎంత శాతం పూర్తి చేశారు.అనే విషయాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రాజేశ్వరి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలతో అప్రమత్తం : జిల్లా కలెక్టర్

**: రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, పాత బ్రిడ్జి లు పరిశీలించండి**

**: వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి**

**కర్నూలు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సి న చర్యలపై బుధవారం సబ్ కలెక్టర్ ఆర్డీవోలు తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత రెండు మూడు రోజులుగా అధిక వర్షపాతం నమోదయిందన్నారు.. జూన్ జూలైలో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఆగస్టులో ఇప్పటివరకు 146.5 మి.మీ తో 27.8 అధిక వర్షపాతం నమోదయిందన్నారు. కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, కల్లూరు, చిప్పగిరి, హాలహర్వి ,ఆలూరు, మద్దికెర, నందవరం మండలాలలో అధిక వర్షపాతం నమోదయిందన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. రిజర్వాయర్లు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు, పాత బ్రిడ్జి లు పరిశీలించాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఎంపిడిఓ లను ఆదేశించారు.. అవసరమైన చోట ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుంకేసుల, గాజుల దిన్నె, పందికోన రిజర్వాయర్లను పరిశీలించాలని సబ్ కలెక్టర్,ఆర్డీవోల ను ఆదేశించారు. అలాగే నదీ తీర ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా తహసీల్దార్ లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న చోట మోటార్లతో తొలగించాలన్నారు.. అలాగే గ్రామాల్లో కూడా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు స్ప్రేయింగ్, ఇతర పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు.. పంచాయతీ సెక్రటరీలు, ఈవో పి ఆర్ డీ లతో సమావేశం నిర్వహించుకుని గ్రామాల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నీటిని ట్రాన్స్పోర్ట్ చేయాలని కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు..వర్షాలు ఎక్కువగా వచ్చి పిల్లలు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితుల్లో సెలవు ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. ఎక్కడైనా పాత ఇళ్లు ఉంటే, అందులో నివాసం ఉన్న వారిని అప్రమత్తంచేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, డిపీఎం అనుపమ, జల వనరుల శాఖ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ నాగేశ్వరరావు, డిపివో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# దుకాణా (దస్త్రా) నికో.. రేటు..!

- వ్యవసాయ అధికారుల ముడుపుల భాగోతం
- సంతకానికింత.. పనులు కావలంటే అంతా..?
- గుట్టుగా వసూళ్ల పర్వం..? అందుకే చూసీచూడనట్లు..!



**ఆరుగాలం చమటోర్చి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటు దేశానికి అన్నం పెట్టే అన్నదాతను సైతం నట్టేట ముంచే వ్యవసాయ అధికారులు ఉన్నంత కాలం రైతుకు తప్పదు తిప్పలు...! రైతే రాజు అని గొప్పలు చేప్పే ప్రభుత్వ పెద్దలు అవినీతి అధికారుల పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో ప్రజలకు చేప్పాల్సిన అవసరం ఉంది.**

**కర్నూలు ఆగష్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయన ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఓ అధికారి. ఆయనను చూస్తే ఎవరైనా సరే ఈయన అలా కనిపించడం లేదే అంటారు. ఆయన గురించి తెలిసినవారు...పనిచేయించుకున్నవారిని టచ్ చేస్తే అసలు సంగతి చెబుతారు. టిప్ టాప్ మెతక వైఖరితో ఉంటూ వసూళ్లలో టాప్ లేపేస్తున్నారు. పైసలిస్తేనే.. పని జరుగుతోంది అన్న రీతిలో ఆయన వ్యవహారం సాగిస్తున్నారు. దుకాణాల నుంచి గుట్టుగా అందుతున్న మామూళ్ల మత్తులో రైతు ప్రయోజనాలు మరిచారు. కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మండలంలో ఇటీవల వెలుగు చూసిన అధికారి బాగోతం.. జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈయన ఒక్కరే కాదు.. జిల్లాలో ఇలాంటి వసూల్ రాజాలు వ్యవసాయశాఖలో కోకొల్లలుగా ఉన్నారన్నదే ఇప్పుడు వినిపిస్తున్న వాదన. కొంతమంది అధికారుల తీరుతో... వ్యవసాయ శాఖ పరువు బజారున పడుతోంది. జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు జోరుగానే సాగుతున్నాయి. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలు కోకొల్లలుగా ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం వందల సంఖ్యలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలు ఉన్నాయి. మండల కేంద్రాలతో పాటు ప్రధాన గ్రామీణ , ప్రాంతాల్లో ఏళ్ల నాటి నుంచి ఈ వ్యాపారం జోరుగానే సాగుతోంది.ఎమ్మిగనూరు మండలంలో ఉన్న దుకాణాలకు పట్టణ వాసులే కాకుండా... మండల పరిధిలోని గ్రామాల్లో నుంచి రైతులు ప్రతీ సీజన్‌లోనూ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేస్తుంటారు. ప్రతీ సీజన్‌లో ఒక్క ఎమ్మిగనూరు లోనే కోట్లలో వ్యాపారం సాగుతుంది. ఇవేకాకుండా మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీల్లోనూ ఈ దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో దుకాణాల యజమానులు వ్యవసాయ శాఖ అధికారులకు గుడ్‌విల్ కింద ఏటా ఎంతో కొంత డబ్బు ముట్టజెప్పుకోవాల్సిందే. ఈ ఆనవాయితీ ఏళ్ల నుంచీ కొనసాగుతూ వస్తోంది.

**గుట్టుగా వసూళ్ల పర్వం...?**

దాదాపు అన్ని దుకాణాల నుంచి వ్యవసాయ శాఖ అధికారులకు గుట్టుగా మామూళ్లు వస్తూనే ఉంటాయి. వారి వ్యాపారాలను బట్టి, ప్రాంతాలను బట్టి అధికారులే ముట్టజెప్పాల్సిన మొత్తం నిర్ణయిస్తున్నట్లు సమాచారం. పట్టణం, మండల కేంద్రాల్లో ఉన్న దుకాణాలను కేటగిరీల వారిగా విభజించి మరి వసూళ్లకు పాల్పడుతున్నారు. పెద్ద దుకాణాల నుంచి రూ.లక్షల్లో, చిన్న దుకాణాల నుంచి వేల రూపాయల వరకు ఏటా ముడుపుల రూపంలో అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇవే కాకుండా కార్యాలయంలో ఏ దస్త్రం కదలాలన్నా ముడుపుల్లేనిదే పని పూర్తికాదనే ఆరోపణలు ఉన్నాయి.

**సంతకానికింత.. పనులు కావలంటే అంతా..?**

జిల్లాలోని ఓ మండల అధికారి వసూళ్ల పర్వం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొత్తగా లైసెన్సు కావాలంటే రూఒ రేటు, రెన్యూవల్ కు మరో రేటు కేటాయించి ప్రతీ దుకాణం నుంచి ఏటా లక్షలాది రూపాయలు అందించనిదే కుదరదని సదరు అధికారి తెగేసి చెబుతున్నారని సమాచారం. అంతేకాదు.. ఏపిలో పలుచోట్ల అధికారులు ఏసీబీకి చిక్కిన ఘటన తర్వాత ఎరువుల దుకాణాల యజమానుల నుంచి ఇప్పుడు నేరుగా ముడుపులు తీసుకోవడం మానేశారు. చాలా మంది అధికారులు ఈ వసూళ్ల పర్వాన్ని వివిధ పద్ధతుల్లో సాగిస్తున్నట్లు సమచారం. దుకాణాల బిల్లులకు సంబంధించిన పుస్తకాలపై సంతకాలు చేయాలంటే, పీసీ సర్టిఫికెట్లకు చొప్పున వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక లైసెన్సులు ఒకరిపేరు మీద ఉండి, మరో వ్యక్తి దుకాణం నడుపుకుంటే వారి నుంచి మరికొంత అదనపు మొత్తం ముట్టజెప్పాల్సిందేనంటా..? ఒక అధికారి బదిలీ అయితే మండలంలోని అన్ని దుకాణాలకు సంబంధించిన ముడుపుల వివరాలు బాధ్యతలు తీసుకున్న కొత్త అధికారికి చేరుతాయంటా. వసూళ్ల పర్వం యథావిధిగా సాగుతుందంటా.

**అందుకే చూసీచూడనట్లు..!**

వ్యవసాయ శాఖ అధికారులకు గుట్టుగా మామూళ్లు అందుతున్నందు వల్లనే ఎరువుల, విత్తనాలు, పురుగుల మందుల దుకాణాల

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- డిసెంబరు నాటికి వివిధ దశలలో ఉన్న ఇళ్లు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల టెక్కె, 13 ఆగస్టు, ప్రభాతవార్త:** హౌసింగ్ పథకం ద్వారా జిల్లాకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ రాజకుమారి కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మాంచాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. నంద్యాల జిల్లాలో 59239ఇళ్లు మంజూరు కాగా అందులో 31682 ఇళ్లు పూర్తయ్యాయని మిగిలినవాటిని డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వడం జరిగిందని ఇవన్నీ పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఐహెచ్‌హెచ్‌ఎల్ మరుగుదొడ్లు జిల్లాకు 23707 మంజూరయ్యాయని ఇందులో 11661 మరుగుదొడ్లు పూర్తయ్యాయని మిగితావి డిసెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. పీఎం జన్మాన్, ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం జిల్లాలో చెంచులకు 526 ఇళ్లు మంజూరయ్యాయని ఇందులో 221 ఇళ్లు పూర్తి కాగా మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం పై మాట్లాడే హక్కు వైసిపి పార్టీకి లేదు..!

**: తెదేపా మండల కన్వీనర్ వీరన్న గౌడ్**

**హోళగుంద, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం పై మాట్లాడే హక్కు వైసిపి పార్టీకి లేదని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కూటమి నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యం కనిపించిందని పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు వైసిపి నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వెళ్లిన తెదేపా, జనసేన నాయకులపై వైసిపి నాయకులు విచక్షణ రహితంగా దాడి చేసి నామినేషన్ పత్రాలను లాక్కున్నారని అప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే వాళ్ళు ఏం చేస్తున్నారని ఎద్దేవా



చేశారు రాష్ట్రంలో ప్రతి ఒక్క ఎంపిటీసీ జడ్పిటిసి స్థానాల్లో వైఎస్ఆర్సిపి పార్టీ వారినే తప్ప ఇతర పార్టీ వారిని నామినేషన్ కూడా వేయకుండా దౌర్జన్యానికి దిగారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ అధికారంలో పులివెందులలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా 11 నామినేషన్లు దాఖలయ్యాయని, నామినేషన్ ల నుండి ఓటింగ్ వరకు అన్నింట్లో నిబంధనలు అమలయ్యాయని 75 ఓటింగ్ జరిగిందని అన్నారు. గ్రామస్థాయి నేతలకు లక్ష నుంచి 20 లక్షల వరకు వైసిపి నాయకులు పంపారని విమర్శించారు. అయినా కాలం కలిసి రాక వైసిపి ఓటర్లు మొహం చాటేశారని ఎద్దేవ చేశారు. ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారని వైసిపి ఎన్ని దుష్ప్రచారాలు చేసిన వైసీపీ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు. రాష్ట్ర ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీని 11 స్థానాలకే పరిమితం చేసిన కూడా వైసీపీ తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, కానీ రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో లేరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కన్వీనర్ అశోక్, బిజెపి నాయకులు ప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, పంపాపతి, దిడ్డి వెంకటేష్, అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, జమాపుర బసవ, సలీం, రామాంజిని, రారావి సిద్దు, పీరన్న, పుట్టప్ప, తిక్క స్వామి, ఉలిగన్న కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు.

**కర్నూలు, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి :**



రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఒంగోలు నగరం వేదిక కానున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. బుధవారం నాడు స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం పి రామకృష్ణారెడ్డి ,జి చంద్రశేఖర్ కె శ్రీనివాసులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు సభాధ్యక్షులు కె రామకృష్ణ, ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ,జెవి సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రైవేటీకరణ ప్రోత్సహించడం, ముఖ్యమంత్రి రాజధాని నిర్మాణం,పోలవరం ప్రాజెక్టులపై ఉన్నటువంటి శ్రద్ధ వెనుక ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడం జిల్లా ప్రజలు మోసం చేయడమనే రాష్ట్ర మహాసభల అనంతరం కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు పరిశ్రమల స్థాపన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి నాగరాజు, సి మహేష్,ఈ శ్రీరాములు, సోమన్న, షాబీర్ బాషా, సిపిఐ నగర నాయకులు భద్ర కుమార్, అన్వర్ పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధులు ఇస్తేనే పనులు చేస్తాం..!

**: చేతులెత్తేసిన సర్పంచులు అధికారులకు తేల్చి చెప్పిన సర్పంచ్‌లు : వర్క్ షాప్ కు అధికారులు డుమ్మా.. : మొక్కలు నాటిన ఎంపీపీ శ్రీవి ద్య**

**పెద్దకడబూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ఏడాదికాలంగా పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని గ్రామాల్లో పనులు ఎలా చేయించాలని సర్పంచులు ఇస్మాయిల్ హనుమంతు ఎంపిటిసి సభ్యులు వీరేష్ వైసీపీ నాయకులు ఎల్లప్పలు ఎంపీడీవో ప్రభావతి యు ఓ ఆర్ డి వెంకట రాముడు ఎంపీడీవో ప్రభావతి ని



ప్రశ్నించారు. నిధులు ఇస్తేనే గ్రామాల్లో పనులు చేపడతామని లేకపోతే ఏమి చేయలేమని సర్పంచులు చేతులెత్తేశారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు పంచాయతీ పురోగతి సూచిక( పి ఎ ఐ) పై అధికారులకు సర్పంచుల కు ఎంపిటిసి లకు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ప్రభావతి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. అయితే ఈ వర్క్ షాప్ కు వివిధ శాఖల అధికారులు చాలా మంది డుమ్మా కొట్టారు అలాగే సర్పంచులు ఎంపిటిసిలు కూడా చాలా మంది హాజరు కాలేదు దీంతో సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే యు ఓ ఆర్ డి మాట్లాడుతుండగా సర్పంచులు ఎంపిటిసిలు జోక్యం చేసుకొని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వము ఏడాదికాలంగా నిధులు ఇవ్వడం లేదని అలాంటప్పుడు గ్రామాలు ఎలా అభివృద్ధి చేస్తామని ప్రశ్నించారు చెత్త ఎత్తేసే కూలీలకు కూడా డబ్బులు ఇవ్వలేకపోతున్నామని మురుగు కాలువల పై బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా తమ దగ్గర డబ్బులు లేవని వాపోయారు ఎంపిటిసిల కు రెండు సంవత్సరాల నుండి కనీసం గౌరవేతనం కూడా ఇవ్వడం లేదని మండల కేంద్రానికి సమావేశాలకు హాజరు కావడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిని స్థానిక ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్నా రన్నారు. అధికారులు మాత్రం సమావేశాలు పెట్టి గ్రామాలు అభివృద్ధి చేయండని చెప్తే నిధులు లేకుండా ఎలా సాధ్యమవుతుందన్నారు. ముచ్చిగిరి పంచాయతీ కార్యదర్శి ప్రజలతో పన్నులు వసూలు చేయకుండా సర్పంచ్ దగ్గరే 30,000 ఇప్పించుకొని ప్రభుత్వానికి పనులు చెల్లించారని తాను కట్టిన డబ్బు తనకు ఎప్పుడు ఇస్తావు అని ముచ్చగిరి సర్పంచ్ పంచాయతీ కార్యదర్శిని సమావేశంలోనే అడగడంతో జోక్యం చేసుకున్న ఎంపీపీ శ్రీవిద్య సర్పంచుల దగ్గర డబ్బులు వసూలు చేసుకుని పన్నులు ఎలా చెల్లిస్తారని ముచ్చిగిరి పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచైనా మీ పద్ధతి మార్చుకోవాలని ముచ్చిగిరి పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నిధులు లేక ప్రజలకు ఏమి పనులు చేయాలో తెలియక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని నిధులు మంజూరయ్యేలా అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు వర్క్ షాప్ కు మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల నుండి అధికారులు హాజరు కావలసి ఉండగా సగానికి పైగా డుమ్మా కొట్టడంతో సమావేశము తూతు మంత్రంగా ముగించారు సమావేశం ముగిసిన అనంతరం ఎంపీపీ శ్రీ విద్య ఎంపీడీవో ప్రభావతి తో కలిసి కార్యాలయం చుట్టూ కొబ్బరి మొక్కలు నాటారు. పిఆర్ పంచాయతీ ఏ ఈ భాష మెడికల్ ఆఫీసర్ కేజియ అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి వార్డెన్ సత్యనారాయణ రాజు ఏ ఎస్ ఓ వెంకటేశ్వర్లు సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## శితిలావస్థలో అంగన్వాడీ కేంద్రం..

**హుళగుంద, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యం.డి. హల్లి గ్రామం లో అంగన్వాడి కేంద్రం శితిలావస్థకు చేరిందని సర్పంచ్ జి సుధాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని వర్షపు నీరు చేరి పాములు, కప్పల నిలయంగా మారింద న్నారు. గ్రామస్తులు తమ పిల్లలను మీ



అంగన్వాడీ కేంద్రలకు పంపలేమాని ప్రజలు అంగన్వాడీ టీచర్ కు తెలుపుతున్నారు. కనీసం అంగన్వాడీ కేంద్రనికి దారి లేక దంట్లో కూర్చోడానికి లేక ఎప్పుడు పడిపోతుందో భయంతో పిల్లలను పంపుతున్నామని. ఇలా అయితే పంపలేమని కొత్త అంగన్వాడీ కేంద్రన్ని కట్టిస్తే తమ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపుతామని సర్పంచ్ సుధాకర్ తో వాపోయారు సర్పంచ్ సుధాకర్ స్పందించి గతంలో ఎన్ని సార్లు తెలియజేసిన అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి కొత్త బిల్డింగ్ ను కట్టించాలని గ్రామస్తులు కోరారు.

## డిగ్రీ కళాశాలలో దేశభక్తి గీతాలతో హర్ ఘర్ తిరంగ ర్యాలీ

**బనగానపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థులు దేశభక్తి గీతాలు అలపిస్తు ర్యాలీనిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత ఆధ్వర్యంలో పట్టణంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారం




భించారు. ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ కౌలస్యదేవి, ఆంజనేయులు దేశభక్తి జ్వాలల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎస్ లలిత జాతీయ పతకాన్ని అవిష్కరించి ర్యాలీ ప్రారం భించారు. ఉదయం నుంచే కళాశాల ప్రాంగణం విద్యార్థుల హోరా హోరి నినాదాలతో మారు మోగింది. త్రివర్ణ పతకాలుచేతపట్టి దేశభక్తి నినాదాలుచేస్తు విద్యార్థులు బైక్ ర్యాలీ, కారు ర్యాలీ, కాలినడక ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల దృష్టిని అకర్షించింది. ర్యాలీ అనంతరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు దేశభక్తి గీతాలను అలపించి దేశ ఏకతా పతాక గౌరవం, స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తి గురించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ పతాకం మనస్వేచ్ఛకు ప్రతీక. పతాక గౌరవం ప్రతి పౌరుని కర్తవ్యం. మనదేశ ఏకతాకోసం ప్రతి వారు తమవంతు పాత్ర పోషించాలని ఆమె సూచించారు. డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ వసుంధరమ్మ, నీతమ్మ, డాక్టర్ రామకృష్ణ, ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రీరామన్న, వరలక్ష్మి, రుశే ్వశ్వరుడు, నాగ తిమ్మయ్య, చంద్రకళ, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## 139 వికలాంగుల పింఛన్లు తొలగింపు

**– ఎంపీడీఓ వాసుదేవగుప్త**

**గడివేముల, ఆగస్టు13, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 139 మంది వికలాంగుల పింఛన్లను తొలగించినట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడూత వికలాంగులకు చెందిన సదరం సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌లో సరిగా లేనందువల్ల 139 మంది వికలాంగుల పింఛన్లు తొలగించినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 407 మంది వికలాంగ పింఛన్‌దారులు ఉన్నారని, అందులో 268 మంది పింఛన్‌దారుల సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయన్నారు. మిగిలిన 139 పింఛన్‌ధారుల వివరాలు వెరిఫికేషన్‌లో సరిగా లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు.

## రైతులకు సరిపడా యూరియా, డీఏపీ ఎరువులను అందించాలి

**– ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు డిమాండ్**

**ఆలూరు, ఆగస్టు13, ప్రభాతవార్త;** ఆలూరు మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న యూరియా, డీఏపీ కొరత లేకుండా చూడాలని ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి యు.వీరన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆలూరులోని వ్యవసాయ ఏడీఏ చెంగల్‌రాయుడును కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మండలంలో ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు



రైతులకు అవసరమైన సరిపడినంత యూరియా లేకపోవడం వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమేనని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ లేని కొరత ఈ యేడాది ఊరియా, డీఏపీ ఎరువులు ఏ షాపుకి వెళ్లినా స్టాక్ లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపున కూటమి ప్రభుత్వం రైతే రాజు దేశానికి వెన్నెముక అని ప్రగడ్భాలు పలకడమే తప్పా సమస్యను గుర్తించి పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా, డీఏపీ ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు పరమేష్‌రెడ్డి, రంగస్వామి, నాగరాజు, రవి పాల్గొన్నారు.

## నందికుంట రహదారిపై నీరు నిల్వకుండా చర్యలు

**కొత్తపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నందికుంట ప్రధాన రహదారిపై వర్షపునీరు నిల్వ ఉండకుండా పంచాయితీకార్యదర్శులు పార్థసారథి, చిన్నస్వామి యాదవ్‌లు కలిసి పనులు ముమ్మరం చేశారు. సంబంధిత అధికారుల అదేశాల మేరకు బుధవారం కూలీలతో పనిచేయించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకారణంగా వర్షపునీరు కుంటలోకి చేరడంతో ఆ కుంటలో గుర్రపుడెక్క పూర్తిస్థాయిలో చేరి వర ్షపు నీరు బయటకు వెళ్లలేక రోడ్డుపైకి చేరిందన్నారు. దీంతో వాహనదారులు ప్రజలకు ఇబ్బందులుండడంతో రోడ్డుపై నీరు నిల్వవుండకుండా ప్రత్యేక



చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఈ మద్దిలేటి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు

**– గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేసిన టీడీపీ నాయకులు**

**మంత్రాలయం, ఆగస్టు13, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రా లయం శ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఉత్సవాల సందర్భంగా మంత్రా లయంలో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో వనికె



రాము ఎద్దులు మొదటి స్థానం సాధించగా ఈడిగ గోవిందు, ఎర్రమూతల గోవిందు ఎద్దులు రెండు, మూడవ స్థానం సాధించాయి. మొదటి స్థానం సాధించిన వారికి టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజులు రూ.15,016 నగదు బహుమతి అందించారు. అలాగే కమ్మరి నరసింహులు రెండో బహుమతిగా రూ.10,016లు అందించగా ఎంపీటీసీ మేకల వెంకటేష్ రూ.5016 మూడో బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య, టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ నాతానియేలు, గుడిసె రాజన్న, డేవిడ్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**కౌతాళంరూరల్, ఆగస్టు13, ప్రభాతవార్త;** మండలంలోని ఎరిగేరి గ్రామంలో టీడీపీ పార్టీ క్రియాశీలక కార్యకర్త, నందమూరి బాలకృష్ణ వీరాభిమాని హోటలల్‌గాజుల రవి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ యువ నాయకులు మంచాల సొసైటీ చైర్మన్ ఎన్.రామ



కృష్ణారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి వల్లూరు అడివప్పగౌడ్, కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, టీడీపీ కౌతాళం పట్టణ నాయకులు డాక్టర్ రాజానంద్, టీడీపీ సీనియర్ నాయకులు రామలింగ, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బసవరాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి శాలువాలు వేసి సన్మానించారు. నాయకులు గొట్టయ్య, వడ్డే రంగస్వామి, ఉప్పర వీరేష్, వీరేష్, నాగరాజు, డేవిడ్, శాంతరాజ్, రమేష్, గురు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**– ప్రిన్సిపాల్ మురళీమోహన్ – హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు**

**ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త;** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీ మోహన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కళాశాల ఆవరణలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ర్యాలీని ప్రిన్సిపాల్ అధ్యక్షతన చేపట్టారు.



ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుంచి ఎమ్మిగనూరు సర్కిల్ వరకు జాతీయ పతాకం యొక్క విశిష్టతను తెలియజేస్తూ దాదాపు 130 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ విద్యార్థులు ఘర్ ఘర్ తిరంగా, హర్ ఘర్ తిరంగా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల అధ్యాపకులు ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ గోవిందు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఏఐ 2.0పై శిక్షణ

**రుద్రవరం, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని మండల పరిషత్ సమావేశభవనంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచిక(పిఏఐ2.0) పరివర్తన వ్యాప్తిపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాగ్యలక్షి, ఎంపిపి మబ్బుబాలస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## దుకాణా (దస్త్రా) నికో.. రేటు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నిర్వహణ తీరుపై పర్యవేక్షణ నామమాత్రంగా ఉంటోంది. ప్రతీ సీజన్‌లో అన్ని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఉన్నాయో లేదో పరిశీలించాల్సిన అధికారులు తూతూ మంత్రంగానే చేస్తున్నారంటా. నాసిరకం విత్తనాలు అమ్ముతున్నా.. అధిక ధరలకు ఎరువులు, మందులు విక్రయిస్తున్నా.. చూసీ చూడనట్లు వదిలేస్తున్నారన్న వాదన ఉంది. కేవలం పైపైనే తనిఖీలు నిర్వహించడం, కేసులు కూడా నమోదు చేయకపోవడమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు అంటున్నారు రైతు సంఘాల నాయకులు. ఫలితంగా రైతులు ఇటువంటి దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసి నష్టపోతున్న ఘటనలు ఏటా వెలుగుచూస్తూనే ఉన్నాయి. అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వెనుక ఆమ్యామ్యాలే కారణమని తెలుస్తోంది. కొంతమంది అధికారులైతే నేరుగా డిస్ట్రిబ్యూటర్లతో మాట్లాడుకుని వారి వారి బ్రాండ్లను మార్కెట్‌లో ఎక్కువ విక్రయాలు సాగేలా చొరవ చూపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇక వసూళ్ల పర్వం ఓ ఎత్తైతే.. కొంతమంది అధికారులు ఇతరులతో కలిసి ఎరువుల దుకాణాలే నెలకొల్పి, అక్కడే ఎక్కువ విక్రయాలు జరిగేలా స్వయంగా బాధ్యతలు తీసుకోవడం గమనార్హం.

## సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు

**కొత్తపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మొక్కజొన్న పంటలో సస్యరక్షన పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారికి అమిరున్నిసా బేగం రైతులకు సూచించారు. ఆమె కొత్తపల్లె గ్రామంలో మొక్కజొన్న పంటలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు.



గ్రామాల్లో అకాలవర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుత ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వర్షపునీటిని పొలం నుంచి కాల్వల ద్వారా వెంటనే తీసివేయాలన్నారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులకు తెగులు వ్యాపించే అవకాశం ఉన్నందున దీని నివారణకు సరైన సస్యరక్షణ పద్దతులు పాటించా లన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి ఎం శ్రీనివాసులు, రైతుసేవా కేంద్ర సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

**– సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు**

**కౌతాళం రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త;** సమాచార హక్కు చట్టం గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, సొసైటీ డైరెక్టర్లు కురువ వీరేష , ముల్లా నబిసాబ్ పేర్కొన్నారు. బుధవారం సమా చారం హక్కు చట్టం (ఆర్‌టీఐ యాక్ట్




2005)పై సొసైటీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చట్టం యొక్క ప్రాముఖ్యత, ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి సమాచారాన్ని ఎలా పొందాలి, ఇతర సంబంధిత విషయాలపై తెలియజేశారు. ప్రజలందరూ సమాచార హక్కు చట్టం వినియో గించడం హక్కుగా భావించాలన్నారు. ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత అధికారులు, శాఖల ద్వారా సులభంగా తెలుసుకోవచ్చన్నారు. టీడీపీ పట్టణ నాయకులు డా.రాజా నంద్, కౌతాళం సొసైటీ సీఈఓ వెంకటేష్, బదినేహాల్ సొసైటీ సీఈఓ శివరామ, సొసైటీ సిబ్బంది, టీడీపీ నాయకులు గొట్టయ్య, నరసప్ప, రమేష్, గురు, ఈరన్న, రైతులు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

**బనగానపల్లె, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కడప జిల్లా దువ్వురు వాస్తవ్యులు చల్లా మురళీకృష్ణ ధర్మపత్ని నిర్మల వారి కుమారుడు చల్లా కార్తీక్ రాజు ధర్మపత్ని లిఖిత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివద్ధి కొరకు రూ.25,001 చందాను దేవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ టివి కుమార్‌రెడ్డి సమక్షంలో



ఆలయ అర్చక పండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పార్వతీపురం కాలనీలో ట్రాఫిక్ జామ్

**– అంబులెన్స్‌కు సహితం ట్రాఫిక్ సమస్య**

**మహానంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మహానంది గ్రామ పంచాయితీలోని పార్వతీపురం కాలనీలో రోడ్ల వెంట వాహనాలు నిలిపివేసి వెల్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం ప్రైవేట్ లాడ్జీల్లో అద్దెకు దిగేవారు వారికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేశారు దీంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అదేసమయంలో అటువెళ్తున్న 108 వాహనానికి సుమారు అరగంటకు పైగా అక ్కడే



నిలిచి పోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం ఈరహదారిలో శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వరస్వామివార్ల దర్శనం కోసం వేల సంఖ్యలో భక్తులు రాకపోకలు కొనసాగి స్తుంటారు. అధికారులు స్పందించి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## మందాకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్**

**హోలహర్వి, ఆగస్టు13, ప్రభాతవార్త;** మందాకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుభాష్‌చంద్రబోస్ అన్ననరు. బుధవారం మండలంలోని గూళ్యం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందాకృష్ణ



మాదిగ 30 యేళ్లుగా ఎన్నో పోరాటాలు, ఉద్యమలు చేశారని తెలిపారు. మందాకృష్ణ మాదిగ పోరాట ఫలితమే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ మందాకృష్ణ మాదిగను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను సద్వినియోగం చేసుకుని విద్య, ఉద్యోగాల్లో లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూళ్యం సర్పంచ్ గాదిలింగమ్మ, జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ముత్యాల గాదిలింగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంపీటీసీ మల్లికార్జున, సుధాకర్, గంగాధర్, యల్లు, మనోజ్, హనుమంతు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నషా ముక్త భారత్ అభియాన్

**ఆత్మకూరు, ఆగస్టు13, ప్రభాతవార్త :** నషా ముక్త భారత్ అభియాన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు పి.జగదీష్, ఎం.వీరస్వామిలు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయడం



జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త భారత్ అభియాన్ గురించి ప్రసంగం, ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఎం.వెంకటేశ్వర్లు, కానిస్టేబులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల పురోభివృద్ధికి అందరు చర్యలు తీసుకోవాలి

**చాగలమర్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త** జుప్రతి గ్రామపంచాయతీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీపురోగతి సూచిక వెర్షన్ 2.0, 2023:2024 ఏడాదికి సంబంధించి ఎంపిటిసిలు,



సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ యొక్క సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలు సాధించే దిశగా తొమ్మిది థీమ్‌లకు సంబంధించి గ్రామ, మండల స్థాయిలలో అభివృద్ది ప్రగతికి సంబంధించి మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, డిప్యూటీ ఎంపిడిఓ తెహరాహుసేన్, ఎఓ రంగనేతాజీ, ఎంఇఓ అనురాధ, పశువైద్యాధికారులు సాయిబాబా, దీపకుమారి, ఈఓ తారకేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఎపిఓ ఖాసీం హెల్త్ అసిస్టెంట్ మనోహర్, పంచాయతీ కార్యదర్శులు, మండలపరిషత్ కార్యాలయసిబ్బంది, పాల్గొన్నారు.

# జడ్పీటిసి ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యం కూనీ..!

**తుగ్గలి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యం కూని అయిందని, పోలీసు అధికారులు పక్కా టిడిపి కార్యకర్తలే నని వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, జడ్పీటిసి పులికొండనాయక్, మాజీ జడ్పిటిసి నారాయణనాయక్ అన్నారు. బుధవారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు వైసిపి ఓటర్లను, నాయకులను,కార్యకర్తలను సాక్షాత్తు పోలసు అధికారులే ఈడ్చుకుంటు తీసుకెళ్ళి పోలీసు స్టేషన్‌లో నిర్భంధించారన్నారు. జడ్పీటిసి ఉప



ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందని, పోలీసు అధికారులు అంత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉప ఎన్నికలలో పని చేశారని వారు తీవ్రంగా విమర్శించారు. వైకాపా ఏజెంట్లను బయటికి లాగేసి ఆయా గ్రామాలలో ప్రజలు ఓటుల్గ వేయాల్సి ఉండగా అందుకు ప్రభుత్వం, పోలసులు కుమ్ముక్కుఅయి అనంతపురం, జమ్ములమడుగు,కమలాపురం,చ ముద్దనూరు, కొండాపురం, తొండూరు,కడప ప్రాంతాల నుంచి టిడిపి కార్యకర్తలను రప్పించి వారి చేత ఓట్లు వేయించారన్నారు. పోలీసుల సహాకారంతో గ్రామ ఓటర్లను దగ్గరికి రానీయకుండా టిడిపి కార్యకర్తలే ప్రశాంతంగా ఓట్లు వేసుకున్నారని వారు తెలిపారు. 10 గంటల పాటు జరిగిన ఎన్నికల వవెబ్‌సైట్‌ను పోటీ బరిలో ఉన్న అభ్యర్థులకు సి.సి.ఫుటేజ్‌లను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. చిన్నపాటి ఎన్నికలకు ఇలా పోలీసులు వ్యవహారించిన తీరు దేశంలో ఎక్కడ జరగలేదన్నారు. అందుకు పోలీసులు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ ఇషయమై న్యాయ పోరాటం చేస్తామని వారు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు అవసరం

**-డాక్టర్ ఖాద్రి**

**గోనెగండ్ల, ఆగస్టు,13, ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాకాలంలో విషజ్వరాలు, వాంతులు, బేదులు, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, వంటి సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు రంగారవళి తెలిపారు. వైద్యురాలు రంగా రవళి మాట్లాడుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలోని సీజనల్ వ్యాధుల్లో పలురకాల విషజ్వరాలు వచ్చినా భయాందోళనకు గురి కావోద్దని ఆమె తెలిపారు.వ్యాధుల భారిన పడకుండా ఉండాల ంటే పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తమ ఇండ్ల ముందు మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం, రోజు వ్యయాము చేయడం, రాత్రి వేళ తప్పనిసరిగా నిద్ర పోయే సమయంలో దొమతెరాలు వాడాలి అన్నారు. ఇలా చేయడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి బయట పడడం జరుగుతుందని తెలిపారు. బోజనం ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. విషజ్వరాలు వచ్చినప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.



## విద్యార్థులచే నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ

**నందికొట్కూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా విద్యార్థులచే నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. సిపిఓ శ్రీనువాసులు, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అప్పుడే మీ భవిషత్తు భాగుంటుందని, డ్రగ్స్ తీసుకోవడం వలన జీవితాలు నాశనమవుతాయన్నారు. నా జీవితం మొత్తాన్ని మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచుతాను, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు గురించి నేను తెలుసుకోవడబమే కాకుండా ఇతరులకు తెలియజేస్తానని, నాకుటుంబ, సమాజం మరియు దేశాన్ని మత్తు వ్యసనాల నుండి రక్షించేందుకు భాధ్యతాయుతంగా వ్యవహారిస్తానని, మత్తు వ్యసనానికి వ్యతిరేకగా పోరాడే నశా ముక్త్ భారత్ నిర్మాణానికి నేను భాగస్వామ్యాన్ని అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వరలక్ష్మి, ఎస్సై సురేష్‌బాబు, ఎం.ఇ.వో-2 శ్రీనువాసులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిభంధనలకు విరుద్దంగా వేసిన వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు, ఆగష్టు 13, ప్రభాతవార్త :** పట్టణంలో పురపాలక నిభంధనలకు విరుద్దంగా విచ్చల విడిగా వెలసిన వెంచర్లపై తగు చర్యలు తీసుకని పట్టణాభివృద్దికి తగు నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు వి.రఘు రాంమూర్తి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు దాదాపు 21 చోట్ల రెండు వందల ఎకరాలలో నిభంధనలకు వ్యతిరేకంగా వ్యవసాయ భూమిని, వ్యవసాయేతర భూమిగా మార్చకుండా, రెవెన్యూ శశాఖకు, పురపాలకసంఘానికి ఇవ్వాల్సిన 10శాతం భూమిని ఇవవ్వకుండాఆ వెంచర్లు వేశారని వారు ఆరోపించారు. కావున ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి ప్రభుత్వానికి భారీగా ఆదాయం గండి కొడుతున్న వెంచర్ల నిర్వాహాకులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## ఆర్‌టిసి డిపో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆత్మకూరు, ఆగష్టు13, ప్రభాతవార్త :** ఆర్‌టిసి డిపో ఉదో ్యగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎంయుఎ ఆత్మకూరు ఆర్‌టిసి డిపో కార్యదర్శి ఎం.ఎం.బాషా పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఆవరణంలో ఎన్‌ఎంయుఏ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలపై ధర్నా చేయడం జరిగింది. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఉదో ్యగుల సమస్యలను పరిష్క రించకపోతే ఆందోళనలు మరింత ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్.రెడ్డి, వి.ఆజాద్, నిజముద్దిన్, ఎంసిహెచ్ రెడ్డి, సికే.కుమార్, ఎంఎస్ బాషా, ఎస్.షఫివుల్లా, ఎన్‌జిఓస్ నాయకులు సి.మోహన్‌రెడ్డి, వై.రాజశేఖర్, భారీ ఎత్తున్న డిపో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ పంటకు పంట నమోదు చేయించుకోవాలి

**: కృషి పండ్ల తోట రైతు సేవా సొసైటి భైరాపురం మహెబుబ్ బాషా**

**ఆత్మకూరు, ఆగష్టు13, ప్రభాతవార్త :** ఖరీఫ్ పంటకు పంట నమోదు చేయించుకోవాలని కృషి పండ్ల తోట రైతు సేవా సొసైటి, మాజీ రైతు భరోసా కేంద్రం చైర్మన్ భైరాపురం మహెబుబ్ బాషా అన్నారు. బుదవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు రైతు భరోసా కేంద్రంలో పాస్ బుక్, కౌలు కార్డు, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి పంట నమోదు చేపించుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. పంట నష్టపరిహారం, ఇన్సు రేన్సు, సబ్సీడి పరికరాలు వస్తాయన్నారు. రైతులందరు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9441400923 సంప్రదించాలన్నారు.



## పంచాయితీల పురోగతిపై శిక్షణ

**తుగ్గలి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని పంచాయితీలు అభివృద్ధి,పురోగతి సూచికపై పంచాయితీ కార్యదర్శిలు, సర్పంచులు, మండలస్థాయి అధికారులకు ఒక్కరోజు శిక్షణా తరగతులు బుధవారం స్తానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించినట్లు తుగ్గలి ఇన్‌చార్జ్ ఎంపిడివో మెహాబూబ్‌బాషా తెలిపారు. ముఖ్ య అతిథిగా జడ్పిటిసి పులికొండ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు పంచాయితీ పురోగతి సూచికపై పంచాయితీలో నెలకొన్న సమస్యల పట్ల శ్రద్ధ కనపరిచి పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. తమ స్థాయిలో జరగని సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తేవాలన్నారు. తాము జిల్లా అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సమగ్ర సర్వే చేయాలన్నారు.. పంచాయితీలు అభివృద్ది చెందితే మండలాలు అభివృద్ధి చెందితే జిల్లాలు, జిల్లా అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ది చెందుతుందన్నారు. మీరంతా అధికారులకు సహాకరించి అప్పగించిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఎంపిడివో ఆదేశించారు. ఈ శిక్షణలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్రాముదు, కార్యదర్శిలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు,, పీఆర్శీలు తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**- ఆత్మ ఏఓ హేమలత**

**మంత్రాలయం, ఆగస్టు13, ప్రభాతవార్త;** మండల వ్యవసాయ అధికారులు తెలియజేసే సస్యరక్షణ చర్యలతో పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ ఏఓ హేమలత, టెక్నికల్ ఏఓ అనిల్‌లు అన్నారు. బుధవారం మండలం పరిధిలోని చిలకలడోణ, కల్లుదేవకుంట గ్రామాల్లో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా రైతులు పత్తి పంటను సాగు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలో తెల్లదోమ, పచ్చ పురుగు, పేనుబంక, తామర పురుగు ఎక్కువగా ఆశిస్తాయన్నారు. వీటి నివారణకు ఎలాంటి క్రిమి సంహారక మందులు వాడాలో రైతులకు తెలియజేశారు. 30 పసులు, 30 నీలి రంగు, 20 తెలుపు జిగురు అట్టలు వాడడం వలన కూడా వీటిని అరికట్టవచ్చున్నారు. వీఏఏలు లక్ష్మిరెడ్డి, జీవన్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## సైడ్ కాలువలను నిర్మించడం పట్ల ప్రజల హర్షం

**- సర్పంచ్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు**

**దేవనకొండ, ఆగస్టు13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ చెరువు కట్ట వద్ద నీరు రోడ్డుపై పారుతూ పాచి పట్టడంతో రోడ్డుపై వెళ్లే ప్రజలు, ప్రయాణికులు జారి కింద పడేవారు. దీంతో ప్రజలు భయాందోళన చెందేవారు. స్పందించిన దేవనకొండ సర్పంచ్, అధికారులు ఆ రహదారి పక్కన సైడ్ కాలువలను నిర్మించారు. దీంతో అటుగా వెళ్లే ప్రజలు, ప్రయాణికులు హర్ ్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లె, ఆగష్టు 13, ప్రభాతవార్తః** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా నివారణ జిల్లా సబ్‌యూనిట్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో విషజ్వరాలు ఉన్న కాలనీని పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలో రసాయనాలు పిచికారి చేయించారు. వర్షపు నీరు నిల్వవున్నచోట వీధుల వెంట మురుగునీరు కుంటల వద్ద స్పే చేయించారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## వర్షానికి కూలిన మట్టిమిద్దెను పరిశీలించిన వీఆర్వో

**తుగ్గలి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలో గల రాతన కొత్తూరు గ్రామంలో గత కొఒద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శమీనా,లాల్‌బాషాల మట్టి మిద్దె కూలీ పోవడంతో బుధవారం రాతన గ్రామ విఆర్ఓ నాగేంద్ర కూలిన మిద్దెను పరిశీలించారు. నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన తెలిపారు.



## వెల్దుర్తిలో దోమల నివారణకు ఫాగింగ్

**వెల్దుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త :** మేజర్ గ్రామపంచాయతీలోని అన్ని వార్డులలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొళాయిలకు నీరు వచ్చిన సమయంలో మీరు నిల్వ ఉంచే గచ్చులు, డ్రమ్ములు, పాత్రలను శుభ్రంగా కడుక్కొని పట్టుకోవాలన్నారు. త్రాగేనీటిని ప్రతి ఒక్కరు కాచి చల్లార్చి వడబోసి త్రాగాలన్నారు.మీ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఏమైనా మీ ఇళ్ల చుట్టూ మురికినీరు నిల్వ ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని తాము గ్రామపంచాయతీ కార్మికులతో శుభ్రం చేయిస్తామన్నారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లనొప్పులు వస్తే వారు వెంటనే వెల్దుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి(సిహెచ్‌సి)కి వెళ్లి చూపించుకోవాలన్నారు.



## గుండెపోటుతో వైకాపా సీనియర్ నేత మృతి

**రుద్రవరం, ఆగష్టు 13, ప్రభాతవార్త :** మండలంలోని యల్లావత్తుల గ్రామానికి చెందిన చౌకదుకాణం డీలరు, వైకాపా సీనియర్ నాయకులు యాదగిరి లక్ష్మీరెడ్డి(75)గుండెపోటుతో మృతిచెందారు. మంగళవారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుంగా మృతిచెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. లక్ష్మీరెడ్డి మృతి పట్ల పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## దూదేకుల అభివృద్ధి తెలుగుదేశ పార్టీతోనే సాధ్యం

**చాగలమర్రి, ఆగష్టు 13, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో దూదేకుల కులస్తుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చాగలమర్రి నూర్‌బాష సంక్షేమసంఘం మండల అధ్యక్షులు ఆర్.మహబుబ్‌బాష తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ టిడిపితోనే నూర్‌బాషాలకు గుర్తింపు వచ్చిందని మరో సారి నిరూపించిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూర్‌బాషా దూదేకులసంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా నాగూర్‌మీరాను ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. గతంలో కూడ గుర్తించి తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన అంశాన్ని గుర్తు చేశారు. ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ సహకారంతో మండలంలో దూదేకుల కులస్తులు అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా దూదేకుల సోదరులు సంఘం సభ్యులు పీరయ్య, పెద్దబాష, బాబు, ఇమాంబాష, దస్తగిరి, హుసేనయ్య, మస్తాన్, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాకరించాలి

**ఆస్పరి, ఆగష్టు 13, ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాకరించాలని ఎంపిపి సుంకర ఉమాదేవి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో గీతావాణిని ఆధ్వర్యంలో సర్పంచులకు, ఎంపిటిసిలకు, పంచాయితీరాజ్ అధునాతన ప్రణాళిక-2పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ, డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రసు_తం కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో పారిశుధ్యం పనులపై అప్రమత్తంగా ఉండాలని,గ్రామ పంచాయితీల అభివృద్ధి అంచనా వేసేందుకు ప్రనాళికలను సిద్ధం చేయాలని పంచాయితీ కార్యదర్శిలకు సూచించారు. తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఈవోఆర్డీ విజయభాను, డాక్టర్.బాలకృష్ణారెడ్డి, ఏ.ఎస్.ఓ.రామాజనేయులు, సర్పచులు మూలింటి రాధమ్మ, విజయలక్ష్మి, లక్ష్మి, అంజనయ్య, తోయ జాక్షప్ప, ఎంపిటిసిలు శంకర్, నరసప్ప, పంచాయితీ కార్యదర్శిలు విజయరాజు,జంప్లనాయక్, వేణుగోపాల్‌రెడ్డి, నబిరసూల్, ఐసిడిఎస్ సూపర్‌వై.ర్లు, సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.



## పంచాయతీ పురోగతిసూచిక శిక్షణ - ఎంపిడిఓ సుమిత్రమ్మ

**పగిడ్యాల, ఆగష్టు 13, ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం వారం పంచాయతీ పురోగతి సూచిక (పిఎ1) వర్షన్ 1.0 నుండి (పిఎ1) వర్షన్ 2.0 కు పరివర్తన వ్యాప్తిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. పంచాతీ పురోగతి సూచికపై వివరించారు. డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి అబ్బుర్ రహీం, డిప్యూటీ తహశీల్దార్ మురళీ, మండల వ్యవసాయ అదికారి మురళీ, వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, ఎస్సీహాస్టల్ వేల్ఫేర్ ఆఫీసర్ విజయబాబు, లక్ష్మాపురం సర్పంచ్ సుజాత, ప్రాతకోట సర్పంచ్ పిట్టల శేషమ్మ, వరలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్‌లు పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## అవయవదానంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

**- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం**

**నంద్యాల టెక్కె, 13 ఆగస్టు, ప్రభాతవార్త :** అవయవదానంపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు పిలుపునిచ్చారు. ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల లయన ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల గురురాఘవేంద్ర బ్యాకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, శ్రీ గురురాఘవేంద్ర విద్యాసంస్థల ఛైర్మెన్ డా.పి.దస్తగిరిరెడ్డి, సీనియరు వైద్యులు అవయవదానంపై ప్రజా అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ బ్రెయిన్ డెత్ అయిన వారి నుండి గుండె, మూత్రపిండాలు, ఊపిరితితిత్తులు, ప్యాంక్రియాస్, కాలేయం, రెండు నేత్రాలు అవసరం ఉన్న వారికి అమర్చి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేసుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి అమిదెల జనార్ధన్, కోచింగ్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాలు అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలి

**: ఎంపీడీఓ వరలక్ష్మి**

**హోలహర్వి, ఆగస్టు13, ప్రభాతవార్త;** గ్రామాలను అభివృద్ధి పరచడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, ఎంపీటీసీలకు పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులతో గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అభివృద్ధి నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం నివారణ చర్యలు చేపట్టాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ నాగరాజు, వైద్యాధికారి మసూద్‌వలీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలూరులో ఘనంగా మారెమ్మ అవ్వ వార్షికోత్సవం

**: పూజలు నిర్వహించిన ఎంఎల్ఏ విరుపాక్షి**

**ఆలూరు రూరల్, ఆగష్టు 13, ప్రభాతవార్త :** ఆలూరు పట్టణ గుంతకల్లు రోడ్డులోని వీరప్ప రెడ్డికాలనీలో వెలసిన మారెమ్మ అవ్వ ఆలయంలో బుధవారం ఎంఎల్ఏ విరుపాక్షి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ గుడిని 2010లో ప్రతిష్ఠ చేశారు. పదిహేను సంవత్సరాల నుంచి శ్రావణమాసంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. భక్తుల కోరిక మేరకు సకాలంలో వర్షాలు కురిసి మంచి పంటలు పండి రైతులు అందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఏటా విశేషపూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికసంఖ్యలో భక్తులు మారెమ్మ అవ్వను దర్శించి తీర్థప్రసాదలు స్వీకరించారు. ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించగా అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు. మల్లికార్జున, భాస్కర్ నాయుడు, గుర్రం బ్రదర్స్, అనిల్, హరి, గుత్తినాగరాజు, ఆలయకమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



## సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ

**కొలిమిగుండ్ల, ఆగష్టు 13, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల అభివద్ధి కార్యాలయంలో ఎంపీడీవో శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామాల సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర ్పంచ్‌లు, కార్యదర్శులు పంచాయితీ బడ్జెట్‌ను ఏవిధంగా అన్‌లైన్‌లో నమోదు చేయాలనే శిక్షణ తరగతులు నిర్వహించారు. పలు గ్రామాల అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు ఎంపీడీవో శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.



## వ్యవసాయ రంగాన్ని బ్రిటన్, అమెరికా దేశాలకు తాకట్టు పెట్టొద్దు..

**ఆదోనిలీగల్, ఆగస్టు13, ప్రభాతవార్త ;** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరుతో భారత వ్యవసాయ రంగాన్ని బ్రిటన్, అమెరికా దేశాలకు తాకట్టు పెట్టొద్దని సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలకు భారత రైతాంగాన్ని బలి పెట్టొద్దని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు అన్నారు. బుధవారం దేశవ్యాప్త సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఆదోని లోని ఏరియా ఆసుపత్రి వద్ద రైతు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే వ్యవసాయరంగం నుంచి స్వదేశీ విదేశీ కార్పొరేటర్లు వైదొలగాలన్నారు. అమెరికా, బ్రిటన్ దేశాలకు వాణిజ్య ఒప్పందాలు భారత రైతాం గానికి నష్టమయ్యేరీతిలో ఉన్నాయన్నారు. పీఎం నరేంద్రమోదీ అమెరికా ఎగుమతులు దిగుమతులు షరతులను అంగీకరించడం సరైనది కాదన్నారు. ఇప్పటికే దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతు న్నాయని, వ్యవసాయం గిట్టుబాటు గాక చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు అప్పుల పాలవుతున్నారన్నారు. తక్షణమే వీరి అప్పులు పూర్తిగా మాఫీ చేయా లన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు చట్టం చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, యూరియా, డీఏపీ తదితర ఎరువులను తక్షణమే సరఫరా చేయాలన్నారు. పీఎం కిసాన్ సమన్ నిధి రైతులందరికీ వర్తింపజేయాలన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సీఐటీయూ ఆదోని పట్టణ కార్యదర్శి గోపాల్, అధ్యక్షులు తిప్పన్న, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా నాయకులు రంగస్వామి, బాషా, ఉచ్చీరప్ప, మండల నాయ కులు హనుమంతురెడ్డి, ఏలియా, తిక్కన్న, కౌలు రైతు సంఘం నాయకులు దస్తగిరి, బాషా, పట్టణ నాయ కులు వెంకటేశులు, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ లక్ష్మీనారాయణ**

**హోలహర్వి, ఆగస్టు13, ప్రభాతవార ;** కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చింతకుంట క్రవంకకు భారీగా వరదనీరు రావడంతో చింతకుంట నుంచి బళ్లారికి రాకపోకలు స్తంభించిపోయాయి. విషయం తెలుసున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ బుధవారం వంతెనను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మరో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తా యన్నారు. భారీ వర్షాలకు ప్రజలు బయటకు రావొద్దన్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో బయటకు రాకూడదన్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో విద్యుత్ స్తంభాలు దగ్గర, చెట్ల కింద, సెల్ టవర్ దగ్గర ఉండకూడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు.



## బ్రహ్మణ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించడం సంతోషకరం..

**కర్నూలు విద్య, ఆగష్టు 13, ప్రభాతవార్తః** బ్రహ్మణ కార్పొరేషన్‌కు చైర్మన్ నియామకం ఎంతో హర్ ్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బుచ్చి రాంప్రసాద్‌ను చైర్మన్‌గా నియమించిందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి 2014-19 మధ్యలో అమలుచేసి అన్ని పథకాలను పునరుద్దరించి పేద మధ్య తరగతి బ్రహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ఆయన కార్పొరేషన్ చైర ్మన్‌గా నియమితులైన బుచ్చి రాంప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని ధర్నా

**నందికొట్కూరు,ఆగష్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతు ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రెండవ రోజు జరిగిన ధర్నాలో నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఆర్టీసీకి సంభందించిన భూములను ఇతర వాటికి మార్చవద్దని, అలాగే ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది సమస్యలను పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు జనార్ధన్. సుధాకర్, వై.డి.ఆర్.స్వామి పాల్గొన్నారు.



## వ్యక్తిగత శుభ్రత మన జీవితానికి ఎంతో ఉపయోగం

**: హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ పై అవగాహన**

**ఆత్మకూరు,ఆగష్టు13,ప్రభాతవార్త:** ఎయిడ్స్ గురించి, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలసి జీవించాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని మెరిబా ప్రాజెక్టు మేనేజర్ జూలిఫికర్, గో ఆర్ డబ్ల్యు లక్ష్మి నరసమ్మ, అరుణకుమారిలు అన్నారు. బుధ వారం పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాలలో ఐఈసి క్యాంపెయిన్, హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, మెరిబా స్వచ ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కర్యాక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత మన జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు ఈ.మద్దిలేటి, మెరిబా ఏఎన్ఎం దేవమ్మ, మెరిబా స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంకు ఏర్పాట్లు చేయండి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, ఆగస్టు13, ప్రభాతవార్త :**
సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 4 వ తేదీన వినాయక నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. కెసి కెనాల్ లో నీటి ప్రవాహం నిమజ్జనానికి తగినట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి తగినన్ని క్రేన్ కు, డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..క్రేన్ లకు ఫిట్నెస్ ఉందా లేదా చెక్ చేసి సర్టిఫై చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు..నిమజ్జన మార్గంలో కిందకు వేలాడి ఉన్న కరెంట్ తీగలు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్ లు, బోట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు అన్ని ప్రాంతాల్లో నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ...జిల్లాలో అన్ని ప్రాంతాల్లో జరిగే నిమజ్జనోత్సవానికి పోలీస్ శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు..వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రభుత్వపరంగా తీసుకోవలసిన పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి

**- పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల టెక్కె, 13 ఆగస్టు, ప్రభాతవార్త:**
జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో బుధవారం కాలుష్య నియంత్రణ మ ండలి ఆధ్వర ంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం..పర్యావరణాన్ని రక్షిద్దాం అన్న నినాదంతో కూడిన పోస్టర్‌ను కలెక్టర్ రాజకుమారి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేది జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటిల్లితోందని, పీఓపీలో ఉపయోగించే రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవన్నారు. ఇవి త్వరగా నీటిలో కరగవని వాటి ప్రభావం మానవులపైనే కాకుండా మొక్కలు, జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిసిన నీటిని వినియోగించడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలతో పాటు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుఈఈ కిశోర్‌రెడ్డి, ఏఈఈ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు ఆసుపత్రిలో.. సెక్యూరిటీ కార్యాలయంపై దాడి



**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 13 ప్రభాతవార్త :**
కర్నూల్ ప్రభుత్వఆసుపత్రిలోని సెక్యూరిటీ ఆఫీసుపై ఓ ముఖ్య ప్రజాప్రతినిధి అనుచరులుదాడులు చేయడం కలకలం రేపింది. మంగళవారం సెక్యూరిటీ ఏజెన్సీగాకొత్తగా బాధ్యతలు చేపట్టిన ఈగల్ అండర్ సంస్థ 20 మందిని సెక్యూరిటీసిబ్బందిని నియమించుకుంది. ఈ నియమకాలు ఓ ప్రజాప్రతినిధికి ఆగ్రహం తెప్పించాయి. తమను కాదని ఏకపక్షంగా ఎలా సెక్యూరిటీ పోస్టులను భర్తీచేస్తారనీ, ఈ నియామకాలు సరిగ్గా లేవని, ఆరోపణలున్నవ్యక్తులనునియమించారనీ సెక్యూరిటీ ఆఫీసర్లతో వాగ్వాదానికి దిగారు. ఆఫీసులో ఉన్నకుర్చీలు, బెంచీలను ఎత్తిపడేశారు. ఘటన జరిగిన తర్వాత ఆసుపత్రిసూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు రాత్రి 10:30 గంటల సమయంలోసెక్యూరిటీ ఆఫీసును సందర్శించారు. సెక్యూరిటీ అక్కడ జరిగిన విషయాన్ని తెలుసుకుని సంబంధిత వారి కి నచ్చ చెప్పడం జరిగింది అంతటితో ఆ సమస్య సద్దు మనిగింది

## మెడికల్ కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ పై ప్రతిజ్ఞ



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :**
ఈరోజు కర్నూల్ మెడికల్ కాలేజ్ లో దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ పై ప్రతిజ్ఞ"... యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యు జి సి. యం.సిలు ఎన్ఎంసి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలలతో బుధవారం "యాంటీ ర్యాగింగ్" అంశం పై జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ జూమ్ మీటింగ్ యందు యన్.యం.సి.ఛైర్మెన్ డా. అభిజత్ సేఠ్ అన్ని మెడికల్ కాలేజిల విద్యార్థుల చే ర్యాగింగ్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ జూమ్ మీటింగ్ యందు ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కళాశాలలలో ఆగస్టు 12 నుంచి 18 వరకు యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు నిర్వహించాలని అందులో ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలను, ర్యాగింగ్ చట్టం ద్వారా తీసుకునే కఠినమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని ఆయన అన్ని మెడికల్ కళాశాలలను కోరారు. ఈ జూమ్ మీటింగ్ యందు కర్నూల్ మెడికల్ కళాశాల నుండి అడిషనల్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్ డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ సింధియా శుభప్రద, యాంటి ర్యాగింగ్ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీ, యూజీ విద్యార్థులు ఈ జూమ్ మీటింగ్ యందు పాల్గొన్నారు.

## టిడిపి ఇంచార్జ్‌ని అడ్డుకున్న డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు

**: ప్రజా సమస్యల పరిష్కారణకై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్**

**పెద్దకడబూరు ఆగస్టు 13 ప్రభాతవార్త :**



మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డికి మండల కేంద్రమైన పెద్ద కడ బూరు లో నిరసన సెగ తగిలింది బుధవారం సూపర్ సిక్స్ పథకాలు హిట్ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలిసి ట్రాక్టర్ల పై పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు చేపట్టిన భారీ ర్యాలీని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు అడ్డుకున్నారు పెద్దఎత్తున నినాదాలు ఇవ్వడంతో ట్రాక్టర్ల పై ఉన్న రాఘవేంద్ర రెడ్డి టిడిపి నాయకులు దిగివచ్చారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ కి వెళ్లే ప్రధాని రహదారి వెంబడి అంబేద్కర్ ముందు ఉన్న రోడ్డు దారుణంగా తయారయిందని తక్షణమే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు అలాగే ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీ మధ్యలో ఉన్న నరప్ప బావి ప్రజలకు ప్రమాదకరంగా మారిందని దానిని పూడ్చాలని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు ఎస్సీలపై దాడులను అరికట్టాలని దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని దాన్ని పరిష్కరించాలన్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తానని రాఘవేంద్ర రెడ్డి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు తెలుగుదేశం నాయకులు ర్యాలీని కొనసాగించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమాకాంత్ రెడ్డి బసలదొడ్డి ఈరన్న బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు మీసేవ ఆంజనేయులు మల్లికార్జున వీరేష్ గౌడ్ కంపాడు మునెప్ప వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎపిలో ప్రజాస్వామాన్ని కూటమినాయకులు ఖూనీ చేస్తున్నారు

**: పోలింగ్ బూత్‌లోనికి వెళ్లకుండ వైకాపా ఏజెంట్లను అడ్డుకున్నారు : ఆలూరు ఎంఎల్ఏ బి.విరుపాకి**

**ఆలూరు రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త**
ఎపిలో కూటమినాయకులు ప్రజాస్వామాన్ని ఖూనీ చేస్తున్నారని ఆలూరు ఎంఎల్ఏ బి.విరుపాక్షి విమర్శించారు. ఆయన మండలకేంద్రమైన ఆలూరులో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల్లోకి వైకాపా ఏజెంట్లు వెళ్లకుండ అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలో ఓటు వేయకుండ కూటమినాయకులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో మంత్రి లోకేష్ అండతో కూటమినాయకులు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీసులు లోకేష్ సూచనలు పాటిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరిస్థితులు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా, లేదా అన్న అనుమానం కలుగుతుందన్నారు. గతంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రముఖ్యమంత్రి కూటమి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ప్రజలు ఓటు వేయకుండ అడ్డుకుని



పథకం ప్రకారం జెడ్‌పిటిసి ఎన్నికల్లో గెలవాలన్నది కూటమి నాయకుల లక్ష్యమన్నారు. లోకేష్‌కు ప్రజలు రిటర్న్ గిఫ్ట్‌గా ఇంతకు రెండింతలు ఇస్తారని హెచ్చరించారు. సింహం మౌనంగా ఉందని అనుకుంటున్నారని, జూలు విదిలిస్తే తట్టుకోలేరన్నది గుర్తుంచుకోవాలన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో గొడవలు సృష్టిస్తున్నారన్నారు. ప్రజలు ప్రతి దౌర్జన్యాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పి కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలికారని ఆరోపించారు. ప్రజలు ఓటు వేయడానికి వచ్చినప్పుడు ఓటు వేయకుండ భయభ్రాంతులను చేసి పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండ అడ్డుకున్నారన్నారు. వైకాపా వారు గెలుస్తారనే భయంతో పోలింగ్ కేంద్రాల్లోకి ప్రజలను వెళ్లకుండ చేయడం హేయమైన చర్య అన్నారు. భారతదేశంలో ఉన్నామా, పాకిస్తాన్‌లో ఉన్నామా అన్నది కూటమి వారు చేసిన విధ్వంసాలను దేశం మొత్తం గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంతటి అరాచకపాలన ఎప్పుడు చూడలేదన్నారు. ప్రశాంతంగా ఉన్న సీమలో ఫ్యాక్షన్‌ను ప్రేరేపిస్తున్నారన్నారు ఎన్నికల కమీషన్ స్పందించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విరుపాక్షి కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్, జెడ్‌పిటిసి, ఎంపిపి, రాష్ట్ర, మండల, జిల్లా కార్యవర్గసభ్యులు, వైకాపా మండల కన్వీనర్, జెడ్‌పిటిసి, ఎంపిపి, రాష్ట్రకార్యవర్గసభ్యులు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు మల్లికార్జున, రామాంజనేయులు, బాబు, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌నాయుడు, ఎంపిటిసిలు, కో కన్వీనర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతు సంబరసభకు తరలివెళ్లిన నేతలు



**ప్యాపిలి ఆగస్టు 13ప్రభాతవార్త:**
డోన్ మార్కెట్ యార్డులో నిర్వహించిన రైతు సంబరసభకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు బుధవారం భారీగా తరలి వెళ్లారు. స్థానిక ప్యాపిలి.టీడీపీ కార్యాలయం నుండి ట్రాక్టర్ల ర్యాలీతో డోన్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. అందులో భాగంగా ప్రతి రైతుకు ఇరవై వేల రూపాయలను అందిస్తున్నారని, అందులో భాగంగా మొదటి విడత ఏడు రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా రైతు సంబర సభను ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంబరసభను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాజాపిరా, చల్లా వీరాంజనేయులు, ప్రిన్సిపల్ మధు, కొంగనపల్లె మధు, చల్లా అనుదీప్,ఎస్.కె వలీ, నాగేంద్ర, వెంకటేష్,అక్బర్, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, జనసేన సునీల్ విశ్వనాథ్ యాదవ్, రాజేష్, చంద్రశేఖర్, దూదేకుల రఫీ, టీడీపీ నేతలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వర్షంలో ఇబ్బందులు..!

**: కల్లుబావి, వాల్మీకి నగర్, మాలపుర వీధిలో పర్యటన**

**: ప్రజల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తా.. గుడిసె ఆది కృష్ణ మ్మ**

**ఆదోని ఆగస్టు 13 ప్రభాతవార్త.**
ఆదోని పట్టణంలోని కల్లుబావి, వాల్మీకి నగర్, మాలపుర వీధిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ టిడిపి ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ బుధవారం పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి మురుగునీరు చేరి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆమె తన అనుచరులతో కలిసి పరామర్శించారు. కల్లుబావిలో పెద్ద డ్రైనేజీ వంక పక్కన నివసిస్తున్న ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా రోడ్లు, డ్రైనేజీలు, నీటి కుళాయిల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. ఈ పర్యటనలో మాజీ ఎంపీపీ మురళి, మాజీ జడ్పిటిసి సభ్యులు రామ్ భీం నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మల్లి, సిద్ధ, లక్ష్మన్న, జయరాం, ఆంజనేయులు సిద్ధ తదితరులు పాల్గొన్నారు.



## వరద నియంత్రణ చర్యలతో నిర్లక్ష్యం తగదు -సబ్ కలెక్టర్

**- గాజులదిన్నె ప్రాజెక్టును పరిశీలించిన సబ్ కలెక్టర్**



**గోనెగండ్ల, ఆగస్టు, 13, ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి కావున వరద నియంత్రణ,సహాయక చర్యలు చేపట్టే సమయంలో అధికారులు,సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు.బుధవారం గాజులదిన్నె ప్రాజెక్టు ను ఆయన సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు.గేట్లను ఆయన పరిశీలించారు.గేట్ల పనితీరు ఎలా ఉంది.ప్రస్తుతం ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉంది.నిల్వ సామర్థ్యం ఎంత,భద్రత పనితీరు ఏలా పనిచేస్తుంది,ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం నియంత్రణ తీరు ఎలా ఉంది అని జీడీపీ ఇరిగేషన్ ఏఈ మహమ్మద్ అలీని అడిగారు ప్రాజెక్టులో ప్రస్తుతం 1 .8 టీఎంసీ నీరు ఉందని ప్రస్తుతం ప్రాజెకు ్ట నీటి నిలువ కెపాసిటి 4.5టీఎంసీ అని ఆరుగేట్లలో నాలుగు గేట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు.అలాగే ప్రాజెక్టులోకి హంద్రీనది ద్వార ప్రస్తుతం 150 క్యూసెక్కుల నీరు వస్తుండగా,హంద్రీనీవా పథకం నుంచి 160క్యూసెక్కులు,తుంగభద్ర దిగువ కాలువ నుంచి 84 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు.అలాగే ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి వివిధ మర్మత్తులు,వర్షాల సమయంలో ఇరిగేషన్ అధికారులు తీసుకోవలసిన చర్యలను జాగ్రత్తలను సబ్ కలెక్టర్ ఇరిగేషన్ సిబ్బందికి సూచించారు.అత్యవసర ప్రణాళికపై పూర్ి్త నివేధిక తీసుకున్నారు.ప్రాజెక్టు వద్ద ఖచ్చితంగా భద్రత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ప్రాజెక్టు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని చెప్పారు.వరద నీరు ఎంత వస్తుందిఅన్నది ఎప్పటి కప్పుడు పరిశీలించాలని ఇరిగేషన్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రాజేశ్వరి,ఉగ్రనరసింహుడు,సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**: వాగులు, విద్యుత్ స్థంబాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి**



**ఆత్మకూరు, ఆగస్టు13, ప్రభాతవార్త:**
భారీ వర్షాల కారణంగా వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ జి.రత్నరాధిక అన్నారు. బుదవారం పట్టణంలో భవనాశి వాగు, వడ్లరామాపురం రస్తాలోని పీతిరి వాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు పొలాలోని కరెంట్ స్థంబాల దగ్గర, కరెంటు తీగల విషయంలో, పాములు, ఇతర విష కీటకాలు తిరుగుతుంటాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇళ్ళ దగ్గర చిన్నారుల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి గోడలు, వర్షానికి తడిసి షాక్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నందున మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వీరి వెంటా ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## హార్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

**: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు ఆగస్టు 14 :ప్రభాతవార్త ప్రతినిధి :**
హార్ ఘర్ తిరంగాలో భాగంగా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి మెడికల్ కళాశాల, రాజ్ విహార్ సర్కిల్, కిడ్స్ వరల్డ్ మీదుగా పాత బస్టాండ్ లోని కొండారెడ్డి బురుజు వరకు సాగిన బైక్ ర్యాలీని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన ర్యాలీలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పై జాతీయ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.త్రివర్ణ పతాకం తమ ఇళ్ల పై ఎగురవేయటం ద్వారా ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీ.ఈ.ఓ శ్యామ్యూల్ పాల్, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, సెట్కూరు సీ.ఈ.ఓ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో జిల్లాకు ప్రాదాన్యత

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 13 ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, విద్యాశాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీలో పనిచేయుచున్నటువంటి వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యతనివ్వడం పట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ధన్యవాదములు తెలిపారు. నిన్న ప్రకటించిన వారిలో యస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ లి. ఛైర్మన్ గా శ్రీ అకెపోగు ప్రభాకర్ బొందిలి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా శ్రీ విక్రమ్ సింగ్ అలాగే రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అనివృద్ధి సంస్థ ఛైర్మన్ గా శ్రీమతి కె. పార్వతమ్మ అవకాశం కల్పించడం. సంతోషదాయకంగా ఉందనీ, రానున్న రోజులలో మరిన్ని పదవులు జిల్లాకు దక్కే అవకాశముందనీ, కనుక ఎవ్వరూ నిరాశ చెందవద్దనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు కె. నాగేంద్రకుమార్, డి. జేమ్స్, విజయకుమార్, పార్టీ నాయకులు ఎల్లప్ప, సత్రం రామక్రిష్ణ, హనుమంతరావుచౌదరి, యల్.వి. ప్రసాద్, పుల్లయ్యచౌదరి, పెరపోగు రాజు, నాగరాజారావుచౌదరి, రామేశ్వరరెడ్డి, డి. సుందరరాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో వర్షంకు కూలిన రెండు మట్టిమిద్దెలు

**గోనెగండ్ల, ఆగస్టు, 13, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బుధవారం తిప్పనూరు లోని పంజరి ఖాజాబీ మట్టి మిద్దే రాత్రి నిద్రిస్తున్న సమయంలో కుప్పకూలింది.అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలోని నాయిబ్రాహ్మణ కాలనీలో మంగళవారం ఉదయం మంగళి శారదమ్మ కు చెందిన మట్టిమిద్దె కూలిపోయింది.ఈ సంఘటనలో ఎవ్వరికి ప్రమాదం జరగలేదు. ఉదయం మంగళి శారదమ్మ ఆమె కూతురు ఇద్దరు ఇంట్లో కొన్ని వస్తువులను వెతుకుండగా ఇంటి పై కప్పు నుంచి పెళ్లుమని శబ్దం రావడంతో భయంతో వారు ఆరుభయటకు పురుగులు తీశారు.వెంటనే ఇంటిపై కప్పు కూలిపోయింది. బుధవారం తెల్లవారుజామున తిప్పనూరు గ్రామంలో రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో మట్టిమిద్దే కుప్పకూలింది.ఇంట్లో వాళ్లు అందరు ముందు బాగంగాలో ఉన్న రూంలో నిద్రిస్తుండడంతో ప్రమాదం తప్పింది. ఇంట్లోని సామాన్లు,బియ్యం,ఇతరత్ర సామాగ్రి మొత్తం మటి ్టలో కూరుకు పోయాయి, గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షం నీటికి నానిపోయిన మట్టి మిద్దె కూలినట్లు తెలుస్తుంది.కావున ప్రభుత్వం శారదమ్మకు,పింజరి ఖాజాబీలకు నూతన గృహంకు మంజూరు చేయాలని కాలనీ వాసుల కోరుతున్నారు.

## మెరుగైన పారిశుద్ధ్యానికి వార్డు స్థాయి ప్రణాళికలు..

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు, ఆగస్టు13, ప్రభాతవార్త :**
బుధవారం నగరంలో మెరుగైన పారిశుద్ధ్య పనుల నిర్వహణకు వార్డు స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకొని, సంబంధింత అధికారులు సమన్వయంతో అమలు చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ రాష్ట్ర నోడల్ అధికారి ఉదయ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 100 ఇంటింటి చెత్తా సేకరణ, పకడ్బందీగా పూడికతీత పనులు, ప్లాస్టిక్ వాడకం నిషేధం, చెత్తకుప్పల తొలగింపు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

